క్లుప్తంగా

కళాకారులకు అభినందన



సాక్షి, సిటీబ్యూరో: తెలుగు భాషా దినోత్స వాన్ని పురస్కరించుకుని మంగళవారం రాష్ట్రపతి భవన్‌లో గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైత్రి కుటీర్ కాలనీ బాలికలు చేసిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. కాలనీ ప్రెసిడెంట్ మేక మహేందరెడ్డి బాలికలను అభినందించారు. ఇలాంటి మరెన్నో ప్రదర్శనలు ఇవ్వాలని ఆకాంక్షించారు. కళాకారుల నృత్య గురువు విజయలక్ష్మిని అభినందించారు. అనంతరం జ్ఞాపికలతో సత్కరించారు.

ఎస్‌జీఎఫ్‌ఐ ఎంపిక పోటీలు నేడే

కడ్తాల్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో బుధవారం స్కూల్ గేమ్ ఫెడరేషన్ మండల స్థాయి సెలక్షన్స్ నిర్వహించనున్నట్లు ఎంఈవో సర్దార్‌నాయక్, నోడల్ అధికారి జంగయ్య, ఎస్‌జీఎఫ్‌ఐ జోనల్ కార్యదర్శి భీముడు మంగళవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అండర్–14, అండర్–17 విభాగంలో బాల, బాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్ క్రీడలకు సంబంధించి ఎంపికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రతి గేమ్స్‌కు ఒక్కో పాఠశాల నుంచి 5 గురు విద్యార్థులు మాత్రమే హాజరుకావాలని సూచించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, సోషల్ వేల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు బోనాఫైడ్ సర్టిఫికెట్‌లతో ఎంపిక పోటీలకు హాజరుకావాలని సూచించారు.

ప్రమాదకరంగా మాసబ్ చెరువు తూము



తూము నుంచి లీక్ అవుతున్న నీరు

తుర్కయంజాల్: మాసబ్ చెరువు తూముకు ప్రమాదం పొంచి ఉంది. మంగళవారం ఉదయం నుంచి నీరు పొంగి బయటకు ప్రవహిస్తున్న పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. నాలుగేళ్లుగా తూము నుంచి నీరు వృథా పోతున్నా ఇరిగేషన్ అధికారులు మరమ్మతులు చేపట్టలేదు. దీంతో చెరువుకు ఆనుకుని ఉన్న కాలనీలకు ముప్పు సమస్య తప్పడం లేదు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయం సాక్షి ఇరిగేషన్ ఏఈ గంగమ్మ దృష్టికి తీసుకువెళ్లగా తూమును పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఒక్కో వార్డుకు రూ. 5 లక్షలు



కౌన్సిల్ సమావేశం పాల్గొన్న చైర్ పర్సన్, సభ్యులు

తుర్కయంజాల్: మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మంగళవారం రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో చైర్ పర్సన్ అనురాధ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో మొత్తం 25 అంశాలను ప్రవేశపెట్టారు. ఒక్కో వార్డుకు రూ. 5 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. అదేవిధంగా వినాయక చవితి నిమజ్జనానికి ఏర్పాట్లు, పారిశుద్ధ్య నిర్వాహణపై చర్చించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ హరిత, కమిషనర్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

కడ్తాల్: విద్యార్థులు చదువుతో పాటు, క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో, జాతీయ క్రీడాదినోత్స వాన్ని పురస్కరించుకుని హాకీ మాంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహరెడ్డి మాట్లాడుతూ క్రీడలతో మానసిక వికాసంతో పాటు, ఒత్తిడిని జయించవచ్చని పేర్కొన్నారు. విద్యార్థులు, యువకులు చదువుతో పాటు, క్రీడలపై దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జంగయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, మల్లయ్య విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది. వైద్యుడు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 25 మందిని కంటి ఆపరేషన్ల కోసం ఎనుగొండలోని రాంరెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రికి పంపించారు. లయన్స్‌క్లబ్ సభ్యులు యాదయ్య, వెంకటయ్య, పాషా తదితరులు పాల్గొన్నారు.

రోడ్లకు మహర్దశ

- పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశం
- నిర్మాణానికి అధికారుల ఏర్పాట్లు
- రూ. 2.55 కోట్ల నిధులతో రోడ్లకు మరమ్మతులు

యాచారం: ఎన్నికల సీజన్‌లో పల్లె రోడ్లకు మహర్దశ పట్టనుంది. నిధులు మంజూరై ఏళ్ల గడుస్తున్న పనులు మొదలు పెట్టని అధికారులు.. ఎన్నికల సీజన్ మొదలుకావడంతో నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చొరవ చూపుతున్నారు. నిధులు మంజూరైన రోడ్ల పనులు నెల రోజుల్లోనే పూర్తి చేయాలని పంచాయతీ రాజ్, రోడ్డు భవనాల శాఖ అధికారులను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఆదేశించారు. ఏళ్ల కింద వేసిన బీటీ రోడ్లు ప్రస్తుతం కంకర తేలి గుంతలుగా మారాయి. గుంతల రోడ్లపై రాకపోకలు సాగించాలంటే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్ల మరమ్మతులు చేపట్టాలని ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను వేడుకున్నా ఫలితం లేకుండా పోయింది. కానీ ఎన్నికల సీజన్ మొదలు కావడంతో అధికారులు రోడ్ల మరమ్మతుల పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టారు.

ఏడాది కింద నిధులు మంజూరు

యాచారం మండలంలో పలు గ్రామాల్లోని బీటీ రోడ్ల మరమ్మతుల కోసం ఏడాది కిందనే నిధులు మంజూరయ్యాయి. మండలంలోని 6 రోడ్ల మరమ్మతుల పనులకు రూ. 2 కోట్ల 55 లక్షల నిధులను మంజూరు చేశారు. నాగార్జునసాగర్ రోడ్డు– చింతపట్ల గ్రామం వరకు రూ. 40 లక్షలు, మాల్–నల్లవెల్లి రోడ్డుకు రూ. 40 లక్షలు, యాచారం– మల్కీజ్‌గూడ రోడ్డుకు రూ. 20 లక్షలు, యాచారం– మొండిగౌరెల్లి రోడ్డుకు రూ. 30 లక్షలు, యాచారం– చౌదర్‌పల్లి, చింతుల్ల రోడ్డుకు రూ. 85 లక్షలు, చింతుల్ల– పెద్దతుల్ల రోడ్డుకు రూ. 40 లక్షలు నిధులు మంజూరయ్యాయి. అయితే ఆరు రోడ్లకు కేవలం చింతపట్ల రోడ్డు పనులు మాత్రమే పూర్తి చేశారు. చింతుల్ల–పెద్దతుల్ల రోడ్డు పనులు కూడ ప్రారంభించారు. అయితే మిగతా రోడ్ల పనులను త్వరలో ప్రారంభించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

కొత్తగా మరో రెండు రోడ్లు

మండలంలోని మరో రెండు రోడ్లకు దాదాపు రూ. 4 కోట్లకు పైగానే నిధులు మంజూరయ్యాయి. కొత్తపల్లి– కొత్తపల్లి తండా, కొత్తపల్లి–కిషన్‌పల్లి మీదు గా మాల్ వరకు నిధులను మంజూరు చేశారు. టెండర్లు పూర్తి చేసి మరో వారం, పది రోజుల్లో బీటీ రో డ్డు పనులు ప్రారంభించేలా అధికారులు సంకల్పించారు. కొత్తపల్లి– కొత్తపల్లి తండా రోడ్డుకు మరమ్మతులు జరిగితే కొత్తపల్లి తండా వాసులకు ఉపశ మనం లభిస్తుంది. అదే విధంగా కొత్తపల్లి– కిషన్ పల్లి మీదుగా మాల్ వరకు రోడ్డు మరమ్మతు పను లు పూర్తి అయితే మాల్ మార్కెట్‌కు వెళ్లడానికి కొత్త పల్లి, కొత్తపల్లి తండాతో పాటు మాడ్గుల్ మండలం నాగిళ్ల, చరికొండ ప్రజలకు ఇక్కట్లు తప్పినట్లే.



రీ బీటీ పనులు ప్రారంభమైన యాచారం-చౌదర్‌పల్లి రోడ్డు

“రోడ్డు పనులతో ఎంతోమేలు



కొత్తపల్లి– కొత్తపల్లి తండా, కొత్తపల్లి– కిషన్ పల్లి మీదుగా మాల్ వరకు బీటీ రోడ్ల నిర్మాణ పనులతో ప్రయాణికులకు ఎంతో మేలు. ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి కృషితో నిధులు మంజూరయ్యాయి. ఎన్నికల్లోపే రోడ్డు మరమ్మతుల పనులు పూర్తి చేసేలా ఎమ్మెల్యే అధికారులను ఆదేశించడం సంతోషంగా ఉంది.

– ఎండీ హబీబుద్దీన్, సర్పంచ్, కొత్తపల్లి గ్రామం

నెల రోజుల్లోనే పనులు పూర్తి



యాచారం మండలంలోని నిధులు మంజూరైన రోడ్ల రీ బీటీ నిర్మాణ పనులను నెల రోజుల్లోనే పూర్తి చేస్తాం. చాలా రోజుల క్రితం రూ. 2.55 కోట్ల నిధులు మంజూరు చేశారు. ప్రస్తుతం చింతపట్ల రోడ్డు పనులు పూర్తి చేశాం. అన్ని గ్రామాల రోడ్ల పనులను వేగంగా పూర్తి చేస్తాం.

– ఉస్మాన్, పంచాయతీ రాజ్ ఏఈఈ, యాచారం

పనికి తగ్గ వేతనం ఇవ్వాలి

ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి వినతిపత్రం

ఇబ్రహీంపట్నం: ఆశాలకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా నాయకు డు పోచమోని కృష్ణ, బుగ్గరాములు, చందునాయక్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి వినతిప్రతా న్ని అందజేశారు. పెరిగిన పనిబారానికి తగ్గట్టు గా వేతనాలు ఇవ్వడంలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న 16 నెలల అలవెన్స్‌లు ఇవ్వాలని తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశ వర్కర్ల స మస్యలను పరిష్కారించేందుకు కృషిచేస్తానని తెలిపారు. సీఐటీయూ నా యకులతో పాటు ఆశవర్కర్లు చంద్రకళ, భాగ్యలక్ష్మి, మరియమ్మ, సునీత, లావణ్య, లలిత, స్వరూప, అంజమ్మ, గిరిజ, నాగమణి, లక్ష్మమ్మలు పాల్గొన్నారు.



కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఆశవర్కర్లు, సీఐటీయూ నేతలు

పేలుడు బాధితులకు సాయమందిస్తాం

ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కడ్తాల్: మైసిగండి గ్రామంలో సోమవారం సాయంత్రం జిలెటిన్‌స్టిక్స్ పేలిన ఘటనలో, నష్టపోయిన బాధితులకు ప్రభుత్వ పరంగా సాయం అందించేలా కృషి చేస్తానని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి భరోసా ఇచ్చారు. మైసిగండి గ్రామంలో డ్రైనేజీ పనుల కోసం ఉంచిన జిలెటిన్‌స్టిక్స్ ప్రమాదవశాత్తు పేలాలి. ఈ ఘటనలో ఓ బాలిక గాయపడింది. పలు గృహాల్లో ఫర్నిచర్, కారు పాక్షికంగా దెబ్బతింది. ఈ మేరకు మంగళవారం మైసిగండి గ్రామంలో ఎమ్మెల్సీ పర్యటించారు. దెబ్బతిన్న గృహాలను పరిశీలించి, నష్టం వివరాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేలుడుకు సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేయాలని సీఐకి సూచించినట్లు చెప్పారు. ఒక వేళ ఎవరైనా కావాలనే అక్కడ వాటిని వదిలి వెళ్లినట్లు విచారణలో తేలితే, వారిపై పోలీస్‌శాఖ చట్టపరమైన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, నాయకులు భాస్కర్‌రెడ్డి, జహంగీర్ అలీ, చందోజీ తదితరులు ఉన్నారు.



బాధితులతో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి, నాయకులు

నేడు ఈజీఎస్ సామాజిక తనిఖీ ప్రజా వేదిక

యాచారం: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బుధవారం ఈజీఎస్ పనుల తనిఖీ సామాజిక ప్రజా వేదిక సభ నిర్వహిస్తున్నామని ఎంపీడీఓ విజయలక్ష్మి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. యాచారం మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో 2021 డిసెంబర్ నుంచి 2023 మార్చి వరకు రూ. 9 కోట్ల నిధుల ఉపాధి పనులు జరిగినట్లు ఆమె తెలిపారు. పనులకు సంబంధించి ఈ నెల 26 నుంచి గ్రామాల్లో తనిఖీ, గ్రామ సభలు జరిగాయని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి పనులు తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన వివరాలు, అక్రమాలపై బుధవారం ఉదయం 10 గంటల నుంచి సామాజిక తనిఖీ ప్రజా వేదిక సభ జరుగుతుందని ఆమె తెలిపారు. ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు హాజరై అభిప్రాయాలను వ్యక్తం చేయాలని ఆమె కోరారు.

హరీశ్‌రావుతో కోదండరెడ్డి భేటీ

యాచారం: ఆర్థిక, వైద్యా, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును మంగళవారం మాజీ ఎమ్మెల్యే ముదిరెడ్డి కోదండరెడ్డి కలిశారు. ఇటీవల మంత్రి రూ. 1.50 కోట్ల నిధులతో యాచారం సీహెచ్‌సీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసింది తెలిసిందే. రూ.1.50 కోట్ల నిధులు సరిపోవని, రూ. 5 కోట్లు నిధులు మంజూరు చేసి 50 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని వినతిపత్రం అందజేశారు.

విద్యాభివృద్ధికి కృషి చేయండి

తలకొండపల్లి: రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితారెడ్డిని జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ మంగళవారం హైదరాబాద్‌లోని ఆమె స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంత విద్యాభివృద్ధికి కృషి చేయాలని మంత్రిని ఆయన కోరారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, వనరులు కల్పించి, శిథిలావస్థలో ఉన్న భవనాల స్థానంలో నూతన భవనాల నిర్మాణ పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.

తెలుగు భాష విశిష్టతను ప్రపంచానికి చాటాలి

హయత్‌నగర్: అందరూ తెలుగు భాషలోనే సంభాషించాలని, తెలుగు భాష విశిష్టతను, మాధుర్యాన్ని ప్రపంచానికి చాటాలని హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జ్యోత్స్న అన్నారు. గిడుగు రామ్మూర్తి జయంతి సందర్భంగా కళాశాలలో తెలుగు బాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాషలో ఎంతో మంది మహాకవులు, వాగ్గేయకారులు, సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని, వారి అడుగు జాడల్లో విద్యార్థులు నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షుడు సురేశ్, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్‌రెడ్డి, ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, శశిధర్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం

తలకొండపల్లి: ఏడవల్లికి చెందిన జంగమ్మ ఇటీవల మృతి చెందింది. మంగళవారం సర్పంచ్ కి ష్టమ్మ, మాజీ ఎంపీటీసీ యాదయ్య మృతురా లి కుటుంబ సభ్యులను పరామర్శించి సాను భూతి వ్యక్తం చేశారు. జడ్పీటీసీ ఉప్పల వెంకటే శ్ అందించిన రూ. 3,000, వ్యక్తిగతంగా వీరు రూ. 1,000, మొత్తం రూ. 4,000లను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో యాదయ్య, నర్సింహ, లింగయ్య, అంజయ్య, రామకృష్ణ, యాదమ్మ పాల్గొన్నారు.

ఆమనగల్లులో..

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణానికి చెందిన మంజుల అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందింది. మృతురాలి కుటుంబాన్ని మంగళవారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు సభ్యుడు జగన్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ అందించిన ఆర్థికసాయం రూ.3 వేలను బాధిత కుటుంబానికి జగన్ అందజేశారు. నాయకులు ఫయాజ్, రవి, రాంకిరణ్ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందజేత

హయత్‌నగర్: తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని కొహెడాకు చెందిన ఇద్దరు బాధితులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అందజేశారు. యూసుఫ్‌రెడ్డి, పల్లపు మహేశ్వరికి మంజూరైన రూ: 70 వేల సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య సహాయాన్ని అందిస్తున్నామని, అర్హులైన వారందరికీ సీఎం రిలీఫ్ ఫండ్ కోసం సిఫార్స్ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ జ్యోతి, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం రైతు బంధు కో ఆర్డినేటర్ బల్‌దేవ్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు విజయ్‌బాబు, పల్లపు ఆంజనేయులు, పసుల దేవేందర్ మదిరాజ్, కుమార్, పల్లపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేటలో..

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం 5వ వార్డుకు చెందిన మల్లేశ్ అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అయితే సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 60 వేల చెక్కును మంగళవారం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మల్లేశ్ భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్‌పేట పట్టణ బీఆర్‌ఎస్ మహిళా విభాగం అధ్యక్షురాలు రేణుక, బీఆర్‌ఎస్ నాయకులు చెరుకూరి జగన్, సుధాకర్ పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

పర్యావరణ పరిరక్షణకు కృషి



సదస్సుకు హాజరైన జగదీశ్వర్, ఉపాధ్యాయులు, సీజీఆర్ సంస్థ ప్రతినిధులు

విశ్రాంత ఐఏఎస్ అధికారి జగదీశ్వర్

కడ్తాల్: భూమాతను కాపాడుకోవాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి జగదీశ్వర్ పిలుపునిచ్చారు. కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలోని ఎర్త్‌సెంటర్‌లో తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్తంగా నిర్వహించిన ఎర్త్ క్లబ్– యంగ్ ఎర్త్ లీడర్ శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీజీఆర్ చైర్ పర్సన్ లీలా లక్ష్మారెడ్డి, సీజీఆర్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మారెడ్డి, వందేమాతరం ఫౌండేషన్ అధ్యక్షుడు రవీంద్ర, సీజీఆర్ వ్యవస్థాపకులు లక్ష్మారెడ్డి, శాస్త్రవేత్తలు సాయిభాస్కర్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, వివిధ జిల్లాల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ అధికారుల ద్వంద్వ వైఖరి



ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట పురపాలక సంఘం పరిధిలోని అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి జంగయ్య ఆరోపించారు. చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కమిషనర్లు ఆయా వార్మాణాలపైర్లు కౌన్సిలర్‌లతో కుమ్మక్కై అక్రమ నిర్మాణాలకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఐ అబ్దుల్లాపూర్‌మెట్ మండల సమితి ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద అంబర్‌పేట మున్సిపల్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జంగయ్య మాట్లాడుతూ పేద ప్రజలు 60 గజాల్లో ఇళ్లు నిర్మించుకుంటే సవాలక్ష కారణాలతో నోటీసులిస్తూ కూల్చివేసేందుకు సిద్ధపడే అధికారులు, బడా వ్యక్తులు అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా వారిపై చర్యలు తీసుకునేందుకు వెనుకడుగు వేస్తున్నారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సీపీఐ రాష్ట్ర సమితి నాయకుడు రవీంద్రాచారి, యాదిరెడ్డి, కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి. నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆకుకూరలు ఆరోగ్యానికి ఎంతో మేలు

ఎంపీపీ కొప్పు సుకన్య

యాచారం: పెరటి తోటల పెంపకంపై మహిళలు దృష్టి పెట్టాలని, తోటల్లో పండే తాజా కూరగాయలు, ఆకుకూరలతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఎంపీపీ కొప్పు సుకన్య అన్నారు. మండలంలోని మొగుళ్లవంపు గ్రామంలో మంగళవారం అమేజన్ సంస్థ మహిళలకు పెరటి తోటల విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ ఇళ్ల ముందు ఉన్న ఖాళీ స్థలాల్లో, బంగ్లాల పైన పెరటి తోటల పెంపకం చేపట్టవచ్చని సూచించారు. ఎరువులు వాడకుండా పండే కూరగాయలు, ఆకుకూరలతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. కూరగాయల ఖర్చును కూడ తగ్గించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో యాచారం గ్రామ సర్పంచ్ ముదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



మహిళలకు విత్తనాలు అందజేస్తున్న సుకన్య, తదితరులు

మహిళా సాధికారతే లక్ష్యం

కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు: మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేయాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మహిళా సాధికారత కోసం ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. మాడ్గుల మండల కేంద్రంలో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని మాడ్గుల ఎంపీపీ పద్మారెడ్డితో కలిసి రాఘవేందర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని చెప్పారు. మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్యామల, మాజీ ఎంపీపీ జంగయ్య, ఎంపీటీసీ నారమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్‌రెడ్డి, కృష్ణయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాఘవేందర్‌రెడ్డి

దళితులను మోసగిస్తున్న కేసీఆర్



అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ నాయకులు

దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భాష

ఇబ్రహీంపట్నం: దళితులను మోసగిస్తున్న సీఎం కేసీఆర్‌కు బుద్ధి చెబుతామని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు భాషా హెచ్చరించారు. మంగళవారం ఇబ్రహీంపట్నంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు రమేశ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాష మాట్లాడుతూ కేసీఆర్, అంబేడ్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. ఆయనకు దళితుల ఓట్లు అడిగే హక్కే లేదన్నారు. ఓట్ల కోసం వచ్చే బీఆర్‌ఎస్ నేతలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే దళితులకు పెద్దపీట వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహరెడ్డి, నాయకులు ప్రతాప్, లచ్చిరెడ్డి, నోముల దయానంద్, శ్రీనివాస్‌రెడ్డి, నారాయణ యాదవ్, శ్రీశైలం, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతు కుటుంబాలకు అండగా ఉంటాం



బాధితులకు నగదును అందజేస్తున్న విఠల్‌రెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్: సహకార సంఘం పరిధిలోని ప్రతి రైతు కుటుంబానికి అండగా ఉంటామని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మజీద్‌పూర్ గ్రామానికి చెందిన సంఘం సభ్యురాలు సిలివేరు లక్ష్మమ్మ మే 19న మృతి చెందారు. మంగళవారం సహకార సంఘం తరపున బాధిత కుటుంబానికి రూ. 25వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు పోచంపల్లి సుధాకర్ రెడ్డి, కిరణ్‌కుమార్‌గౌడ్, నాయకులు జంగమయ్య యాదవ్, రాజారాంచారి, రాకేష్‌గౌడ్ పాల్గొన్నారు.

మున్సిపల్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలి

ఆమనగల్లు: మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులను రెగ్యులర్ చేయాలని మున్సిపల్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అందించాలని వారు కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, కమిషనర్ శ్యాంసుందర్‌కు కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు వినతిపత్రం అందజేశారు.



మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

శుభాకాంక్షల వెల్లువ

కడ్తాల్: ఫుడ్ కమిషన్ చైర్మన్ నియమితులైన గోలీ శ్రీనివాస్‌రెడ్డిని, జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పరమేశ్, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహరెడ్డితో పాటు పలువురు నాయకులు మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఎంపీటీసీలు లచ్చిరామ్‌నాయక్, ప్రియారమేశ్, సుమన్‌నాయక్, మాధారం మహేశ్‌గౌడ్, రాజు, అంజినాయక్, మణికంఠ ఉన్నారు.

ఘన సన్మానం

తలకొండపల్లి: తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్‌గా గోలి శ్రీనివాసురెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు మంగళవారం బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు శ్రీనివాసురెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువాలతో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, రాజు, అశోక్, శాంరెడ్డి , అనంతరాములు, నవీన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



గోలీ శ్రీనివాస్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసిన దశరథ్‌నాయక్ తదితరులు